neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03 07 మంగళవారం - ఏప్రిల్ - 2026

## అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ

### నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ

### సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## గోస పడుతున్న గార్డ్స్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి ఏరియాలో విధులు నిర్వహించే ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్స్ తమ దయనీయమైన పరిస్థితిని ప్రజలకు వివరిస్తూ సోమవారం పెద్ద సంఖ్యలో నిరసన వ్యక్తం చేశారు. కోల్ బెల్ట్ రహదారి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం మార్కెట్ ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు రాష్ట్ర నాయకులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త టెండర్ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా 220మంది ఉపాధి లేక రోడ్డున పడ్డారని అన్నారు. ఇది 220 ఉద్యోగుల సమస్య కాదని రెక్క ఆడితే గని డొక్కా నిండని 220 కుటుంబాల జీవన మనుగడ సమస్య అన్నారు. కొత్త టెండర్ పిలిచి ఎలాంటి షరతులు లేకుండా గార్డ్స్ ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏరియాలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ గా గత పన్నెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను టెండర్ రాలేదనే కారణంతో నిర్దాక్షిణ్యంగా ఉపాధికి దూరం చేయడం ఉద్యోగుల హక్కులను కాలరాయడం తప్ప మరొక్కటి కాదు అన్నారు. సంస్థ ఆస్తులను రక్షించే సెక్యూరిటీ గార్డులకే పని రక్షణ లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఏరియా జిఎం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త టెండర్ పిలిచి ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగులను వీధిలోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## జిపిఓ లకు, గ్రామ సెక్రటరీ లకు సహకారంగా వంతుల వారి గ్రామ సేవకులనందరినీ యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలి

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

### ఏప్రిల్ 6 న (సోమవారం ) సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్కు గ్రామ సేవకుల మెమోరండం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో జరిగిన గ్రామ సేవకుల సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తాత ముత్తాతల నుండి వంశపారపర్యంగా సుంకరీ పని నీరడు పని చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ కార్మికులను యధావిధిగా పనుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో గ్రామ సెక్రెటరీ కానీ జీపీఓ కానీ ఏ అధికారులు ఉన్నా రైతులకు పంట నీరు వదలడానికి నీరడీ పని వాళ్లు అధికారులకు భూముల సర్వేలలో కానీ గ్రామంలో ఎలాంటి అవసరాలు వచ్చినా సుంకరి పని వాళ్లు కచ్చితంగా అవసరం ఉంటుందని రాష్ట్ర ప్రజల కామారెడ్డి జిల్లా ప్రజల రైతుల అవసరాలు పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా వంతుల వారి గ్రామ సేవకును అందరినీ కూడా మళ్లీ గ్రామాలలో ఏదైతే వంతుల వారి పని సుంకర పని చేస్తూ ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సహకరించే సుంకర పని వారికి గతంలో ఏదైతే వంతుల వారి సిస్టం ఉండెనో అదే పద్ధతిలో మళ్లీ వారి ఉద్యోగాలు వారికి ఇవ్వాలని సిఐటియుగా ఈ సమావేశం డిమాండ్ చేస్తున్నది అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పైన ఆలోచించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సోమవారం నాడు జిల్లా కలెక్టర్ ద్వారా మెమోరాండం ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది. కావున కామారెడ్డి జిల్లాలోని వంతుల వారి సుంకరి పనివారు నీరడీ పనివారు అందరూ కూడా సోమవారము ఉదయం 10 గంటల వరకు కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్వీర్, నేరడి సాయిలు, అనిల్, గోపి, సాయిలు మరియు గ్రామ సేవకులు పాల్గొన్నారు.



# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి...

- భూమిలో నీరు ఇంకితేనే సేద్యానికి సాధ్యం
- నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి
- నీటి భద్రతలో రైతులు భాగస్వామ్యం కావాలి
- గతంలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు చేపట్టాం
- మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత'లో సిఎం చంద్రబాబు
- మావిగన్ పేరుతో అమరావతిని అడ్డుకునే కుట్రలు అంటూ విమర్శలు



**అనంతపురం,ఏప్రిల్ 6నీలగిరి వార్త**

బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత– సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు.

## నష్టపోయిన రైతులు

- వెంటనే వారిని ఆదుకోవాలన్న మాజీమంత్రి వేముల

**నిజామాబాద్,ఏప్రిల్6నీలగిరి వార్త**

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలి ంచారు. వరి, అరటి, మామిడజరిగినా, వివరాలు సేకరించినా ఇంతవరకూ ఒక్క రూపాయి కేటాయించలేదని మం డిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాల కార ణంగా పంట లకు నష్టం జరిగినా పట్టించుకోకపోవడం

## ఆస్తి పన్నును ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించినట్లయితే పన్నులో 5 శాతం రాయితీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మన పట్టణ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది. తెలంగాణ ప్రభుత్వం మరియు కామారెడ్డి మున్సిపాలిటీ పన్ను చెల్లింపుదారుల కోసం ఒక గొప్ప అవకాశాన్ని తీసుకువచ్చింది. మీరు ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏప్రిల్ 30వ తేదీ లోపు చెల్లించినట్లయితే, మీకు పన్నులో 5 శాతం రాయితీ లభిస్తుంది. మీరు మున్సిపల్ ఆఫీస్‌కు రానవసరం లేకుండానే.. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ లేదా ఖూ× ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా పన్ను చెల్లించవచ్చు, కాబట్టి ఆఖరి నిమిషం వరకు వేచి చూడకుండా, ఈ ఏప్రిల్ 30 లోపే మీ పన్ను చెల్లించి రాయితీని పొందండి.
మన కామారెడ్డి పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి.



## కామారెడ్డి మున్సిపల్ నిధుల కొరకై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుకు వినతిపత్రం సమర్పణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ నిధుల కొరకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో ఇప్ప శ్రీనివాస్,కౌన్సిలర్స్ ఆన్వార్, సత్యం, చిట్టి బాబు ,నిట్టు గంగాధర్,బబ్లు ,మజీద్, ఫరూక్, గణేష్ ,భాస్కర్ గౌడ్ ,లడ్డు ,యూనుస్ ,అంజాద్ ,సిద్దిక్ ,జావీద్ ,రామ్మోహన్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రూరల్ శాఖ ఆధ్వర్యంలో 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీజేపీ రూరల్ పార్టీ అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పాలన వ్యతిరేకిస్తూ 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఏర్పడిన నాటినుండి అంచలంచలుగా ఎదుగుతూ ఈరోజు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా అవతరించడానికి తోడ్పడిన మహానేతలకు నివాళులు అర్పించారు. ఇద్దరు ఎంపీల నుండి అటల్జీ నేతృత్వంలో ప్రభుత్వాన్ని స్థాపించి నేటి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో జాతి మత కుల భేదం లేకుండా దేశంలోని ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలను దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న రాజకీయ పార్టీ కేవలం బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు ఎదురుగట్ల సర్పంచ్ కదారి తిరుపతి నమిలి గుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ వెంకటం పల్లి మాజీ ఉపసర్పంచ్ ఆవునూరు తిరుపతి మండల అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ లింగంపల్లి కుంటయ్య బూత్ అధ్యక్షులు కల్లెడ్ల నరేష్ విజయ్ కంచరపుల మహేష్ సీనియర్ నాయకులు చింతకుంట గౌతమ్ ఎంద్ర్యాల రాజు శ్రీహరి సండే సారి శ్రీనివాస్ చీకోటి రాకేష్ సారా బాలయ్య ఎంద్రాల నవీన్ ఎంద్రాల ప్రవీణ్ నేరెళ్ల మహేష్ లింగాల పెద్ద అంజి లింగాల చిన్న అంజి ఎంద్రాల నర్సింగం దుద్దేటి ఎల్లయ్య పంచెరుపుల సురేష్ దుద్దేటి వర్ధన్ దుద్దేటి శివ నాయకులు పాల్గొన్నారు








## ఫినో బ్యాంక్ పేరుతో మోసం చేసిన వ్యక్తి రాజీనామా చేసిన లెటర్ ను ప్రజల ముందు విలేకరుల ముందు చూపించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్లి డిమాండ్ చేశారు.

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 06 నీలగిరి వార్త**



ఎమ్మిగనూరు నియోజకవర్గం లోని ఫినో బ్యాంక్ పేరుతో ఫినో బ్యాంకులో పనిచేస్తున్న జనార్దన్ అనే వ్యక్తి ప్రజలను మోసం చేస్తున్న జనార్దన్ పై చర్యలు తీసుకోవాలని పత్రికలలో వార్త రావడంతో ఈ రోజున జనార్దన్ ఫినో బ్యాంకు కు రాజీనామా చేసినట్లు సమాచారం రావడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ ఈ రాజీనామాతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని మోసపోయిన వందలాదిమంది ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. జనార్దన్ ప్రతి ఒక్కఅకౌంట్లను వెరిఫికేషన్ చేసి అకౌంట్లో ఉన్న ప్రజలను మోసం చేసి అక్రమంగా సంపాదించిన వేలకోట్ల రూపాయలను ఏసీబీ అధికారులు,విజిలెన్స్ అధికారులువెంటనే స్పందించి, విచారించి మోసపోయిన ప్రజలకు తగు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి వారిని చూసి చూడనట్లుగా వదిలేయడంతో ఇలాంటి మోసగాళ్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. ఇలాంటి మోసగాలను ప్రభుత్వం కఠినంగా శిక్షించి మోసపోయిన బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల ప్రజా సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు తెలిపారు.

## పశు వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంట టీకాలు కార్యక్రమం

**మంత్రాలయం, ఏప్రిల్ 6 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలోనిబూదూరు గ్రామంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ హెచ్. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధి నివారణ పథకం కింద 193 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది. పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకడం వలన తీవ్రమైన జ్వరం వచ్చి నోటిలో మరియు కాలిగిట్టల మధ్య పుండ్లు ఏర్పడి కొద్దిపాటి ఎండ కూడా రొప్పడం జరుగుతుంది. అలాగే చూడి పశువులు ఈసుకుపోవడం , పాడి పశువులలో పాల ఉత్పత్తి సామర్థ్యం మరియు మగ పశువులలో పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం వలన రైతుకు ఆర్థికంగా నష్టం జరుగుతుంది. ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయు కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో జరుగుతున్నది కావున రైతు సోదరులందరూ పశువైద్య సిబ్బంది ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు తప్పకుండా తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవలసినదిగా పశు వైద్యులు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూగూరు గ్రామీణ పశువైద్య కేంద్రం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పి. వరప్రసాద్ మరియు అటెండర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.



## పీఎం మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి చెందుతుంది

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాతాళ్లపూడి బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో బిజెపి జెండాని ఆవిష్కరణ చేశారు. ప్రధానిమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ప్రయాణం చేస్తుందని బిజెపి పార్టీ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించి నవభారత్ నిర్మాణం వికసిత్ భారత్ నిర్మాణ కలలను సహకారం చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇండిగుల రామకృష్ణ , గోకవరపు జితేందర్ రవి ,మల్లిపూడి రాజేష్ , ప్రగడ సత్యనారాయణ, జొన్నకూటి రవితేజ, చెల్లింకుల రాధాకృష్ణ, గుల్లి సత్యనారాయణ, సంకు దుర్గాప్రసాద్, కిలాని వెంకటరమణ, వెలుగుబంటి బాలకృష్ణ, తిరుమల శెట్టి కృష్ణ, పి ప్రభాకర్ రావు, మరపట్ల వివేకానంద, కూచి భాస్కర్ పాల్గొన్నారు



## జగన్నాథపురంలో ఆలయ కమిటీ రద్దు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలం జగన్నాథపురం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. గ్రామ సర్పంచ్‌కు, గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా కొంతమంది రాజకీయ పార్టీ కార్యకర్తలు ఏకపక్షంగా కమిటీ ఏర్పాటు చేయడం గ్రామంలో ఉద్రిక్తతలకు కారణమైంది ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, సర్పంచ్ పంజాల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో దండోరా వేయించి అత్యవసర గ్రామ సభను నిర్వహించారు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు సభలో గ్రామస్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న సర్పంచ్ ముందుగా ఏర్పాటు చేసిన ఆలయ కమిటీని అధికారికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు హర్షధ్వానాలతో ఆమోదించారు అదే సమావేశంలో కొత్త కమిటీ ఏర్పాటుపై చర్చలు కొనసాగాయి చైర్మన్ పదవికి పెండ్యాల తిరుపతి పేరును గ్రామస్తులు ఏకగ్రీవంగా సూచించారు కార్యవర్గ సభ్యుల ఎంపికపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి అయితే కమిటీ రద్దు అయినప్పటికీ పాత కమిటీ పేరుతో గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు ఇటువంటి చర్యలు గ్రామంలో మళ్లీ ఉద్రిక్తతలకు దారితీయవచ్చని వారు హెచ్చరిస్తున్నారు ఆలయ కమిటీని రాజకీయాలకు అతీతంగా పూర్తిగా పారదర్శకంగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు గ్రామ సమగ్రాభివృద్ధి, ఆలయ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని వారు స్పష్టం చేస్తున్నారు

## ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో భారతీయ జనతా 47 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి పాల్గొన్నారు. ముందుగా జిల్లా పార్టీ క్యాడర్ తో కలిసి “కొవ్వూరు వాటర్ ట్యాంక్ సెంటర్ నుంచి - విజయవిహార్ సెంటర్ వరకు” ర్యాలీగా పాదయాత్ర చేసుకుంటూ వచ్చారు. బిజెపి నినాదాలతో నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగారు. ప్రజలు ఆ మార్గంలో ఎంపీ పురంధేశ్వరి కి బిజెపి నాయకులకు బ్రహ్మరథం పట్టారు. కొవ్వూరు విజయ విహార్ సెంటర్ రోడ్డులో ఏర్పాటు చేసిన మన ఊరు మన జెండా పేరుతో ఏర్పాటు చేసిన బీజేపీ స్థూపం వద్ద పార్టీ క్యాడర్ తో కలిసి బిజెపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ.. పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. బలమైన బీజేపీ ఉంటే బలమైన భారత్ సాధ్యం. దేశం కోసం, ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే పార్టీ బిజెపి., ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే బిజెపి కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని ప్రజలను పిక్కి నాగేంద్ర కోరారు. గోదావరి పుష్కరాల సందర్భంగా పురంధేశ్వరి ఆధ్వర్యంలో రాజమండ్రి తోపాటు కొవ్వూరు కూడా అద్భుతంగా అభివృద్ధి సాధిస్తుందని నమ్మకాన్ని నాగేంద్ర తెలిపారు. ఎంపీ పురందేశ్వరి బిజెపి పునాది, చరిత్ర వివరించి.., ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో చేసిన సంస్కరణలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర రాజధానిగా అమరావతి కి చట్టబద్ధత కల్పించి ఆంధ్ర ప్రజలపై మోదీ కి ఉన్న ప్రేమను చూపించారు. అన్ని వర్గాల ప్రజల సమగ్రాభివృద్ధి బిజెపి ధ్యేయం అని పురంధేశ్వరి అన్నారు. బిజెపి కొవ్వూరు సీనియర్ నాయకులు పిల్లలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ.. కొవ్వూరు పట్టణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ





కొవ్వూరు పట్టణ అధ్యక్షుడు చెరుకూరి సాయి రామక్రిష్ణరాజు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, పరిమి రాధాకృష్ణ, బోడపాటి ముత్యాలరావు, తాడిమళ్ళ విజయవాణి, రేలంగి శ్రీదేవి, అడబాల రామకృష్ణ, ఇండుగుల రామకృష్ణ, తాళ్లూరి వర ప్రసాద్.. కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బొట్టు బొట్టు ఒడిసి పట్టు, నీటి ఎద్దడి ఉండదు ఒట్టు ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఎన్డీయే ప్రభుత్వం ఆలోచన ఎప్పుడూ రైతు శ్రేయస్సే కోసమే నని, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రైతు శ్రేయస్సు దృష్టి లో పెట్టుకుని చేసే టీడీపీ హయాం లో చేపట్టిన నీరు చెట్టు కానీ, నేడు ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న నీటి భద్రత అనే 100 రోజుల కార్యక్రమాలు కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. భూగర్భ జలాల సామర్థ్యం పెంచి రైతుకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడటమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చేస్తున్న ఆలోచనలే నని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంక టేశ్వరరావు పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక భూగర్భ జలాల నిల్వలు పెంపొందించేందుకు గాను, గ్రామాల్లో వర్షాధారంగా ఉన్న చెరువులు శుభ్రం చెయ్యటం, డి. సిల్టేషన్ చేయటం, సాగునీటి వసతి పెంచే విధంగా చర్యలు చేపట్టామన్నారు. తాళ్లపూడి మండలం లోని గజ్జరం రెవెన్యూ పరిధి లోకి వచ్చే కొత్త చెరువు అభివృద్ధికి భూమి పూజ చేశారు. ఓ ప్రక్క గోధావరి నది తీరం లో వుండే ఎత్తిపోతల పథకాలు అభివృద్ధికి ఇప్పటికే చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతు విత్తు నాటిన దగ్గనుండి, ఫలసాయం చేతికి వచ్చే వరకు రైతు వెన్నంటి వుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చిన ఎన్డీయే కూటమి నాయకులు రైతులు మాట్లాడుతూ మండలం లో ఇరిగేషన్ గుండాల చెరువు, పాత్రుడు చెరువుల కృష్ణమ్మ చెరువు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమం లో కొవ్వూరు ఆర్డీఓ కె. ఆనంద రావు, ఇరిగేషన్ అధికారులు సి. ఈ



చినబాబు, ఎస్. ఈ. జి శ్రీనివాసరావు, తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాల రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, మండల ఏ.పి.ఓ రమాదేవి, యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, అన్నదేవరపేట, పోచవరం సొసైటీ ల అధ్యక్షులు జి.వి, అనపర్తి ప్రసాద్, పైడిమెట్ట ఎత్తి పోతల అధ్యక్షులు ముళ్ల పూడి రామచంద్రం, టీడీపీ మండల అధ్యక్షులు సిద్దా దుర్గారావు, కైగాల శ్రీనివాస్ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర కూచిపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి--వర్ధంతి ఉత్సవాల కమిటీకి నూతన శక్తి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో సామాజిక చైతన్యానికి మహనీయుల ఆలోచనలకు ప్రతీకగా నిలిచిన మహనీయుల జయంతి--వర్ధంతి ఉత్సవాల కమిటీ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన ఈ కమిటీ ఇప్పుడు నూతన కార్యవర్గం ఎన్నికతో మరొక స్వర్ణయుగానికి నాంది పలికింది మాజీ చైర్మన్ పాక రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో యువ నాయకుడు సేవా దృక్పథం కలిగిన అంబాల సుమన్‌ను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకోవడం విశేషం సమాజ సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుమన్ నాయకత్వంలో కమిటీ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది వైస్ చైర్మన్‌గా గూడెం వినయ్ ప్రధాన కార్యదర్శిగా బొంకూరి కార్తీక్ సహాయ కార్యదర్శిగా చదిరం రాకేష్ కార్యదర్శిగా జూపాక శ్రీనివాస్ కోశాధికారిగా మేకల కిషన్ ముఖ్య సలహాదారుడిగా ఆరేపల్లి చంద్రమౌళి నియామకం కమిటీకి మరింత బలం చేకూర్చింది గౌరవ సభ్యులుగా బొంకురి యాదగిరి నార్లగిరి శ్రీనివాస్ అలాగే సభ్యులుగా అంబాల నాగేష్ అంబాల రూపేష్ మైస ప్రశాంత్‌ల ఎంపిక కమిటీ విస్తృతతను ప్రతిబింబిస్తోంది ఈ కమిటీ చరిత్రను పరిశీలిస్తే మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎప్పటికప్పుడు ముందుండి సేవలందిస్తూ సామాజిక న్యాయం సమానత్వం వంటి విలువలను విస్తరింపజేస్తూ ముందుకు సాగింది ప్రతి జయంతి-వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ యువతలో చైతన్యం నింపడం ఈ కమిటీ ప్రత్యేకతగా నిలిచింది ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంబాల ఆర్య రాజ్ మాజీ జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్ అంబేద్కర్ నాయకులు దాట్ల నరేష్ ఎర్ర ప్రకాష్ శనిగరం సుమన్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ అంబాల సుమన్ నాయకత్వంలో కమిటీ మరింత ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు మొత్తంగా ఎల్కతుర్తిలో ఈ నూతన కార్యవర్గం ఏర్పాటుతో సామాజిక సేవలకు మహనీయుల స్ఫూర్తికి మరో కొత్త దిశ ఏర్పడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు




## కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డ నిందితునికి సంవత్సరం జైలు శిక్ష

### బాధితుడికి న్యాయం

### కులం పేరుతో దూషిస్తే.. జైలు గోడలు లెక్కపెట్టాల్సిందే!

### నేరం చేసిన వారు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ఫిర్యాదుదారుడు కొత్తోల్ల అనిల్, తండ్రి యాదగిరి, వయసు 20 సంవత్సరాలు, ఉప్పల్వాయి గ్రామం, రామారెడ్డి మండలం నివాసి. తేదీ 26-01-2021 న రాత్రి సుమారు 8 గంటల సమయంలో, ఫిర్యాదుదారుడు తన స్నేహితులతో కలిసి గ్రామంలోని చిన్న హాస్టల్ సమీపంలోని రోడ్డుపై కల్వర్ట్ పై కూర్చొని మాట్లాడుకుంటూ ఉన్నాడు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన ఎండి రఫీ (వ: 45 సం) తన బైక్‌పై అక్కడికి వచ్చి, గ్రామ సర్పంచ్ కొత్తోల్ల గంగారం ఫోన్ నెంబర్ అడగగా, ఫిర్యాదుదారుడు సర్పంచ్ ఫోన్ నెంబర్ తెలిపాడు. అయితే, నిందితుడు నెంబర్ తప్పుగా డయల్ చేసి, ఆగ్రహంతో ఫిర్యాదుదారుని కులం పేరుతో దూషిస్తూ అసభ్య పదజాలంతో తిట్టాడు. అదేవిధంగా, ఫిర్యాదుదారుపై అకారణంగా చేతులతో దాడి చేశాడు. ఈ ఘటనలో ఫిర్యాదుదారుని కులం పేరుతో దూషించి, శారీరకంగా దాడి చేసినందుకు ఫిర్యాదుదారుడు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో తేదీ 30-01-2021 నాడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి విషయములో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మరియు ఇతర సాక్షులను విచారించి, సరైన ఆధారాలు సేకరించి నిందితుడు ఎం.డి. రఫీ (తండ్రి అమిన్)ను అరెస్ట్ చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. కేసులో సాక్ష్యాధారాలు పరిశీలించిన అనంతరం, నిందితుడు కులం పేరుతో దూషించి దాడి చేసినట్లు నేరం రుజువవడంతో, నిజామాబాద్‌లోని ×× అదనపు జిల్లా ం సెషన్స్ జడ్జి (రాజ/రూ కోర్ట్) టి. శ్రీనివాస్ నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. 2,700/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో పోలీసు తరఫున వాదనలు వినిపించిన పీపీ ఆర్. దయాకర్ గౌడ్ ని, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి రామారెడ్డి ఎస్‌హెచ్‌ఓ కె. రాజు, డీఎస్పీ ఎం. సోమనాథం, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ పి. రాజశేఖర్, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపీఎస్, అలాగే కోర్టు లైజన్ అధికారులైన ఏఎస్ఐ రాజేశ్వర్, శ్రీనివాస్ మరియు సీడీఓ ఆర్. సాయిలు లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు.

# బిజెపి ఫ్లోర్ లీడర్ గా కౌన్సిలర్ నాగారం మల్లేశం నియామకం

**తాండూరు, ఏప్రిల్ 6 నీలగిరి వార్త :**

బిజెపి ఫ్లోర్ లీడర్ గా కౌన్సిలర్ నాగారం మల్లేశం నియామకం అయ్యారు. సోమవారం తాండూరు పట్టణ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ని కలిసి బిజెపి వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు నియమిస్తూ అందజేసిన నియామక పత్రం కమిషనర్ కు ఇచ్చారు. తాండూరు భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు మనోహర్ రావు ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ , పటేల్ విజయ్ కుమార్ , బిజెపి కౌన్సిలర్లు అంతారం కిరణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు చిదిరి ప్రకాష్ మంతటి రాజు ,ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ , బండారి చాకలి బిచ్చప్ప ప్రభాకర్ గౌడ్ బబ్లు సాయిలు బసవరాజు తదితరులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా నూతనంగా తాండూరు పట్టణానికి సీఐగా బాధ్యతలు స్వీకరించిన బొంగు పరమేశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం చేశారు.





# నిజాంపేట లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు నిజాంపేట నిజాంపేట సర్కిల్లోని నిజాంపేట హనుమాన్ టెంపుల్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదుల పైన పండిట్ దీన్ దయాల్ ప్రవచించిన ఏకాదత్మ మానవతావాదం అనే సిద్ధాంతంతో మొదటిసారి లోకసభలో రెండు సీట్లతో ప్రస్థానం ప్రారంభించి దేశంలో అత్యధికంగా పార్లమెంటు స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్న పార్టీ బిజెపి అని నేషన్ ఫస్ట్ పర్సన్ నెక్స్ట్ జాతీయ వాదం అనే నినాదంతో జన సంఘంగా ప్రస్థానాన్ని ప్రారంభించి దేశంలోని అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ తర్వాత 1980 ఏప్రిల్ 6 అటల్ బిహారీ వాజ్పేయి , లాల్ కృష్ణ అద్వానీ ఆధ్వర్యంలో బిజెపిగా రూపాంతరం చెందిందని ఈ 46 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నప్పటికీ ఈరోజు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగినటువంటి రాజకీయ పార్టీగా బిజెపి ఉందని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో దేశం లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని పార్టీ చాటి చెబుతుందని రాబోయే రోజులలో తెలంగాణలో కాషాయ జెండా ప్రభుత్వం ఏర్పడుతుందని బిజెపి అంటే హిందువుల పార్టీ అని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని ముస్లిం సోదరీమణులకి చెంపపెట్టుగా ఉన్న త్రిబుల్ తలాక్ తో పాటుగా అనేక సంక్షేమ పథకాలు ముస్లింలకి, క్రిస్టియన్స్ కి కేంద్రంలోని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు అలాగే బిజెపి అన్ని కులాలకు అన్ని మతాలకు సమానమైన అవకాశాలను ఇస్తున్నటువంటి ఏకైక పార్టీ అని భారతదేశంలో ఉంటూ భారతదేశాన్ని ద్వేషించే ఏ మతానికి



సంబంధించినటువంటి వ్యక్తినైనా బిజెపి వ్యతిరేకిస్తుందని దేశాన్ని ప్రేమించే ఏ వ్యక్తినైనా స్వాగతిస్తుందని నేషన్ ఫస్ట్ అనే మంత్రంతో ప్రజలకు సేవ చేసే పార్టీ అని పార్టీ నుండి ఏమి ఆశించకుండా కార్యకర్తల జేబులోనుండి డబ్బులు పెట్టుకొని పార్టీ కోసం పనిచేసే ఏకైక కార్యకర్తలు ఉన్న రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీని మరియు కార్యకర్తలను అందరూ కాపాడుకోవాలని పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాసి నాగరాజు , సచిన్ , సుమన్ రావు,రచ్చ చక్రధర్, ఎన్ ఆర్ కే ముదిరాజ్,వెంకటేష్ ముదిరాజ్, సతీష్ కృష్ణ, కౌశిక్ నాయుడు, పాండు, అప్పారావు గారు, కూన ప్రసాద్,ఈశ్వరరావు, శ్రీకాంత్ , సత్యనారాయణ, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలతో పాటుగా బిజెపి సానుభూతిపరులు పాల్గొన్నారు

# పోర్టర్ డ్రైవర్స్ పార్ట్నర్. ఓనర్స్ డ్రైవర్స్ సమ్మెకు మద్దతుగా జీడిమెట్ల డిపో దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

పోర్టర్ డ్రైవర్స్ పార్ట్నర్. ఓనర్స్ఌ డ్రైవర్స్ సమ్మెకు మద్దతుగా జీడిమెట్ల డిపో దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకా నీలక్ష్మణ్. పోర్టర్ డ్రైవర్ ఌ ఓనర్స్ యూనియన్ నాయకులు ఎండి, సాజిద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 30 వేలమంది పోర్టర్ ఌ పార్ట్నర్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు పోర్టర్ కమిటీ ఆధ్వర్యంలో మోటర్ ట్రాన్స్పోర్ట్ గైడెన్స్ యాక్ట్ నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు కిరాయి రేట్లు పెంచాలని పోర్టర్ ఆన్లైన్ యాప్. కమిషన్ 5% నుండి 9% వరకు తీసుకోవాలని కోరుతూ 16 డిమాండ్లతో పోర్టర్ ఆన్లైన్ యాప్ మేనేజ్మెంట్ కు మార్చి 5వ తారీఖున నోటీసు ఇచ్చిన ఈరోజు వరకు సమస్యల పరిష్కారం చూపడంలో పోర్టల్ మేనేజ్మెంట్ పూర్తిగా విఫలమైందని అందుకే ఈరోజు నుండి సమ్మెలోకి వెళ్లడం జరిగిందని ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు సంపూర్ణ మద్దతు తెలియజేయాలని




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పోర్టల్ యాజమాన్యంతో మాట్లాడి 30 వేల మంది పోస్టర్ పార్ట్నర్ యాప్ డ్రైవర్ ల సమస్య పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పసుల అంజయ్య తిమ్మప్ప వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బస్తి దవాఖాన ను సందర్శించిన్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో 20 వార్డు లో వినాయక గంజ్ లో బస్తీ దవాఖాన సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను డాక్టర్ను అడిగి తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,ఈ కార్యక్రమంలో డాక్టర్ దామోదర్ కౌన్సిలర్లు పి గోపాల్, మురళీమోహన్(అప్పి),పెంటయ్య, దిలీప్, ప్రదీప్ మరోటియా, భరత్ లాహోటి, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు



# కొంపల్లిలో ఘనంగా బీజేపీ స్థాపిత్ దివస్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

భారతీయ జనతా పార్టీ స్థాపిత్ దివస్ సందర్భంగాకొంపల్లి ఌ దూలపల్లి డివిజన్ అధ్యక్షులు, కొంపల్లి ఌ దూలపల్లి డివిజన్ అధ్యక్షులుపెద్దబుద్దల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో నేడు, జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా.మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరిత రావు ముఖ్య అతిథులుగా కొంపల్లి ఌ దూలపల్లి డివిజన్ పరిధిలోని మార్కెట్ రోడ్డు, సెంట్రల్ పార్క్, పోచమ్మగడ్డ, దూలపల్లి, శ్రీనివాస కాలనీ, జయాబేరి పార్క్, ఎన్.సి.ఎల్ కాలనీ వంటి పలు బూత్ పరిధిలో బీజేపీ జెండాను ఎగురవేశారు.కార్యక్రమంలో భాగంగా మిఠాయి తినిపించి బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివాజీ రాజు, అశోక్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు చక్రధర్, నరసింహ, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



యువజన భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం.అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.

# మాట తప్పని సర్పంచ్: ఆడబిడ్డ పుడితే రూ. 5,000 కానుక!

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

మొత్కులగూడ: రాజకీయాల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం అరుదుగా చూస్తుంటాం. కానీ, మొత్కులగూడ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ గారు తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఆదర్శంగా నిలిచారుహామీ నెరవేర్పు: ఎన్నికల సమయంలో "గ్రామంలో ఆడబిడ్డ పుడితే రూ. 5,000 అందిస్తాను" అని ఇచ్చిన మాటను సర్పంచ్ అమలు చేశారు.తాజా సాయం: ఇటీవల గ్రామంలో ముగ్గురు ఆడబిడ్డలు జన్మించగా, ఒక్కో కుటుంబానికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 15,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఆడబిడ్డలు కుటుంబానికి ఆనందం, సమాజానికి ఆశ. వారిని గౌరవించడం మనందరి బాధ్యత" అని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామస్తుల ప్రశంసలు:సొంత నిధులతో ఆడబిడ్డల ప్రోత్సాహానికి కృషి చేస్తున్న సర్పంచ్ నిర్ణయం పట్ల గ్రామ పెద్దలు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు సైతం మార్గదర్శకంగా నిలుస్తుందని వారు కొనియాడారు.
కార్యక్రమంలో పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరసింహులు, వార్డు సభ్యులు లక్ష్మమ్మ, జెట్ట నాగేష్, జెట్ట సంతోషం, జెట్ట నరేష్, వనరసి లక్ష్మమ్మ, బి. రమేష్, ఎ. శైలజ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# నిజాంపేట్ సర్కిల్లోని అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలి.

## సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్, నిజాంపేట్, బాచుపల్లిలోని అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలని నిజాంపేట్ సర్కిల్ ఏర్పాటు చేసి ప్రజావానిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో అనేక చోట్ల మున్సిపల్ చట్టలకు వెతిరేకంగా అక్రమ షెడ్లు వేస్తున్న నిజాంపేట్ సర్కిల్ అధికారులు టౌన్ ప్లానింగ్ సిబ్బంది కీ ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు అని వారు గుర్తు చేశారు. కనుక వెంటనే అక్రమ షెడ్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, టి. రత్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బేతాళ స్వామి జాతరలో. అంబలి, అన్నదానం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**



తాము చదువుతున్న ఊరికి, జాతరకు వచ్చే భక్తులకు ఎండ వేడిమిని నుండి ఉపశమనం కల్పించడం కోసం అంబలి, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు 1996 - 97 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తెలిపారు. మెదక్ జిల్లా అల్లదుర్గం మండల కేంద్రంలో ఎంతో పురాతనమైన మహిమ గల బేతాళ స్వామి జాతర ఎంతో ఘనంగా జరపడం ఆనవాయితీ గా వస్తుంది. జాతరకు చుట్టూ పక్కల గ్రామాలతో పాటు, సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, జహీరాబాద్, బీదర్ ఇంకా ఇతర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇక్కడ ఎడ్ల బండ్లు తప్పడం బాగా ప్రాచుర్యం పొందింది. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు తమ వంతు సాయంగా ఈ అంబలి, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అన్నదాన కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

యువజన భక్తమండలి కమిటీ ఖాజాగూడ విలేజ్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ గ్రామ అధ్యక్షులు ఎం రాజేష్ గ్రామ పెద్దలు బి ఈశ్వరయ్య, కే రాజు, ఎం సుధాకర్, డి అరుణ్, ఆర్ నరేష్, ఎన్ నరేష్, డి వినోద్, డి బాలకృష్ణ కమిటీ సభ్యులు అందరూ పాల్గొని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకల ను నిర్వహించారు. అనంతరం.అన్నదాన కార్యక్రమం ను పెద్ద ఎత్తున నిర్వహించారు.గ్రంథాలయంలో



# గ్రంథాలయంలో రాజ్యాంగ ప్రతుల అందజేత

## ఇడం స్వరూప స్మారక సేవా సంస్థ వెల్లంకి ఆధ్వర్యంలో అందజేత

## తెలుగులో భారత రాజ్యాంగం అనువాదం 10,000 పుస్తకాల ముద్రణ

## ఇప్పటికే ఐదు వేల పుస్తకాలు పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదివి అందులో ఉన్నటువంటి చట్టాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈడం స్వరూప స్మారక సేవా సంస్థ వెల్లంకి (వెల్లంకి సర్పంచ్ ) ఇడం రాదా శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆయన దేవరకొండ లోని స్థానిక గ్రంథాలయంలో భారత రాజ్యాంగం తెలుగులో ముద్రించి లైబ్రరీలో వివిధ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులకు, పాఠకులకు 50 పుస్తకాలను అందించి లైబ్రరీకి సైతం పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక గొప్ప గ్రంథం గా రచించబడిందని దానిని నేటి యువత రేపటి యువత సమగ్రంగా చదివే అర్థం చేసుకోవాలని ఉద్దేశంతో తన భార్య సర్పంచిగా గెలుపొందిన వెంటనే ముద్రించడం జరిగిందని తెలిపారు. పదివేల పుస్తకాలను ముద్రించానని ప్రస్తుతం 5,000 పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట ఈడెం రాములు, చిలివేరు కాశీనాథ్, సిరందాసు వెంకటేశ్వర్లు, లైబ్రరీ అసిస్టెంట్ శారద లైబ్రరీ పాఠకులు తదితరులు ఉన్నారు.



# భారతీయ జనతా పార్టీ 47వఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 06**

మునగాల: భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం మునగాల మండలంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈకార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ మూల సిద్ధాంతాలైన ఆర్టికల్ 370, అయోధ్యలో రామాలయ నిర్మాణం, ఎన్ఆర్సి, ఉమ్మడి పౌరస్మృతి అదేవిధంగా ప్రభుత్వ ఫలాలు పేదలకు అందే విధంగా అంత్యోదయం లక్షయంగా పనిచేస్తుంది తన మూల సిద్ధాంతాలైన రామాలయ నిర్మాణం ఆర్టికల్ 370 మొదలైంది లక్ష్యాలు ఇప్పటికే సాధించడం జరిగింది రాబోయే రోజులలో యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు అయ్యే దిశగా మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది పార్టీ సిద్ధాంతకర్తలైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ దీన్ దయాల ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్పేయి మహనీయుల లక్ష్యాలను సాధించే దిశగా పార్టీ ముందుకు పోతుందని అన్నారు, ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రణబోతు శ్రీనివాస్ రెడ్డి, పనస రమేష్, రెడ్డిపల్లి సైదులు, వీరబోయిన వినోదు, పవన్, రాజేష్, గోవింద చారి, సురేష్ వెంకట్ రెడ్డి, వీరబాబు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బడిబాటలో విద్యార్థుల నమోదు పెంపుకు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయుల ర్యాలీ

## గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

## గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:ఏప్రిల్ 06:**

మునగాల:ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని కలకోవ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ బడిబాటలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు తేజోరాం అధ్యక్షతన బుధవారం ర్యాలీ నిర్వహించారు విద్యార్థుల నమోదు పెంపు, బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించడమే ఈబడి బాట ముఖ్య ఉద్దేశమని తెలిపారు, ఈసందర్భంగా గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు అలాగే ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకుని, ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న నాణ్యమైన విద్య,ఉచిత పుస్తకాలు,యూనిఫాం,మధ్యాహ్న భోజనం, రానున్న విద్యా సంవత్సరంలో అందించనున్న సౌకర్యాలను వివరించారు ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదనే లక్ష్యంతో సమిష్టిగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపు కోసం గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి సూచించారు అదేవిధంగా వివిధ గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు,ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి,సర్పంచ్ మండవ వెంకటాద్రి,5వవార్డుసభ్యులు సిద్దుల వీరయ్య, 6వ వార్డు సభ్యులు తిప్పని నవ్య, పాఠశాల ఉపాధ్యాయులు పప్పుల వీరబాబు, వెంకటేశ్వర్లు,గ్రామ పంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, సి ఆర్ పి రాజేంద్రప్రసాద్, గ్రామప్రజలు,





విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు

## పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 6**

మునగాల:కోదాడ పట్టణంలోని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్ లో ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలోఅన్నారు. ఈసందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ, 2026-27విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా కోదాడ నియోజకవర్గం వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల పేరుతో కొత్త బోర్డులు వెలిశాయని, పట్టణంలో, గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఇటువంటి వసతులు చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్షన్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా వేల రూపాయలు కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేకుండా ముందస్తుగా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల అడ్మిషన్స్కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు




చేయడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇచ్చే మూడు పూలు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖీ, నాయకులు, మహేష్, నవీన్, వినయ్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక ఆధ్యాత్మిక సేవలు

## ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్త

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

గత ఎనిమిది సంవత్సరాలుగా సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగ దయాకర్ గుప్త తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సదాచార్ ట్రస్ట్ కార్యాలయంలో సూర్యాపేట తాళ్లగడ్డ కు చెందిన నిరుపేద కుటుంబం బత్తుల వెంకన్న, వరలక్ష్మిల కనిష్ట కుమార్తె రేణుక వివాహం నిమిత్తం దాత మిరియాల శివకుమార్, కవిత దంపతుల సహకారంతో పుస్తె, మట్టెలు, ఈగ విజయలక్ష్మి,దయాకర్ గుప్త లు నూతన వస్త్రములు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హల్దిపూర్, వారణాసి, మఠాధితులు పరమ పూజ్య శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఆశీస్సులతో హైదరాబాద్ కు చెందిన సదాచార్ ట్రస్ట్ అధ్యక్షులు జి.సాయి ఈశ్వర్ అధ్యక్షతన సదాచార్ ట్రస్ట్ ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు నిరుపేద వధువులకు దాతల సహకారంతో 99 మంది వధువులకు పుస్తె, మెట్టెలు, నూతన వస్త్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు కేవలం ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 73 మంది వధువులకు దాతల సహకారం తో అందజేసినట్లు తెలిపారు. నూతనంగా సదాచార్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా గిరిజన ప్రాంతాలు, తండాలలో108 శ్రీ సీతారామ కళ్యాణాలు నిర్వహించుటకు సంకల్పం



తీసుకున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరం శ్రీరామనవమి రోజు నుండి ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లాలో 9 కల్యాణాలు నిర్వహించినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో కొందరు అన్యమతంలో చేరుతున్న సందర్భంగా మన హిందూ ధర్మాన్ని పెంపొందించుటకు ఈ కళ్యాణాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాచార్ ట్రస్ట్ సభ్యులు మిరియాల శివకుమార్, కవిత, ఈగ విజయలక్ష్మి, బచ్చు పురుషోత్తం, హనుమాళ్ళ పుష్ప, మొలుగురి పద్మ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దశ దిశ చూపించింది బీజేపీ

## -బీజేపీ ప్రభుత్వంలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అభివృద్ధి

## బిజేపీ ఆవిర్భావ దినోత్సవంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ

**నీలగిరి వార్త, సూర్యాపేట:**



భారతదేశానికి దశ దిశ చూపించి అన్ని రంగాల్లో అబివృద్ధి చేసిన ఘనత బీజేపీ పార్టీదే అని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్రావు నివాసం వద్ద బీజేపీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంబాయి నగరంలో ఆవిర్భావించిన బీజేపీ పార్టీ అతి తక్కువ కాలంలో దేశంలో అధికారం సాధించి అనేక అబివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూట్టిందన్నారు. ఆటల్ బిహారి వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంతో పాటు నేడు మూడు దఫాలుగా అధికారంలో ఉన్న ప్రధాని మోదీ వరకు ఆనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అభివృద్ధి జరిగిందన్నారు. దేశంలోని మారు మూల పల్లె వరకు అర్హులైన నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకంతో నేడు లబ్ది పొందుతున్నారని ఆన్నారు. గత ప్రభుత్వాల కాలంలో పరిష్కారం కాని అనేక సమస్యలను బీజేపీ అధికారంలో నరేంద్రమోదీ పరిష్కరించి దేశ కీర్తిని పెంచారన్నారు. అందుకే ప్రజలు దేశంలోని 350పార్లమెంట్ స్థానాల్లో 2024లో జరిగిన ఎన్నికల్లో భారీ విజయాన్ని అందించి మూడోసారి హ్యాట్రిక్ విజయం అందించారని గుర్తు చేశారు. దేశాభివృద్ధికి పాటు పడుతున్న బీజేపీ పార్టీకి అండగా నిలువాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. ఆబిద్, జిల్లా నాయకులు సలిగంటి వీరేందర్, బూర మల్సూర్, సంద్యాల సైదులు, రంగినేని లక్ష్మణ్ రావు, గోగుల రమేష్, సలిగంటి శ్రీనివాస్, గట్ల ఉమేష్, సిరిపంగి ప్రసాద్, గిలకత్తుల కరుణాకర్, యర్లగడ్డ రామారావు, బండపల్లి శ్రీనివాస్, చెన్నబోయిన రాజేష్, ఎల్గూరి రామ్మూర్తి, కోడి లింగయ్య, సంగు కరుణాకర్, రాపోలు ఉపేందర్, గుడిసె వెంకటేష్, రంగినేని రోహిత్, జనార్ధన్ రెడ్డి, పుల్లారెడ్డి, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు షేక్ సలీంపాషా, జిల్లా మహిళా నాయకురాలు తాడూరి జ్యోతి, గుండు కల్పన, వీరవెల్లి ఉమా తదితరులు పాల్గొన్నారు

# రైతులకు మద్దతు ధర కల్పించడానికి ఐకెపి కేంద్రాల ప్రారంభం

**పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మేప్మా) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.**

నీలగిరి వార్త, సూర్యాపేట:

సూర్యాపేట పట్టణంలోని 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మేప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి రెడ్డితో కలిసి ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలని, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్, ఆర్డీఆర్ గార్ల ఆలోచన మేరకు ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎ గ్రేడ్ దాన్యానికి క్వింటాల్ కు 2389/- చెల్లిస్తున్నట్లు చెప్పారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు





చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.రైతులు తీసుకుని వచ్చే దాన్యంలో తేమ 17 శాతం ఉండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మెప్మా ఇంఛార్జ్ రమేష్ నాయక్, టిఎంసి శ్వేత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటి శేఖర్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, చెంచల నిఖిల్, వెంకటి వెంకట్ రెడ్డి, నరేందర్ నాయుడు, కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, కనుకు రేణుక, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, ఐకెపి సెంటర్ నిర్వాహకులు ఉప్పమ్మ, చిలకమ్మ, కళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఖిల్లా పార్క్‌లో భూసేస్ క్లియరెన్స్ పనులు వేగవంతం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని ఖిల్లా పార్క్‌లో మంచి వాతావరణం మెరుగుపరచే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టారు. పార్క్‌లో పెరిగిన కలుపు మొక్కలు, పిచ్చి మొక్కలను తొలగించేందుకు ప్రైవేట్ లేబర్‌ను ద్వారా శుభ్రపరిచే కార్యక్రమం కొనసాగుతోంది.
ఈ పనులను దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ పద్మ అంజయ్య , మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన సైదులు, మున్సిపల్ ఏఈ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమావత్ సక్రు నాయక్ పాల్గొన్నారు.పార్క్‌ను పరిశుభ్రంగా, అందంగా మార్చడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే

దేవరకొండ నీలగిరి వార్త







దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 2025--2026 విద్యాసంవత్సరానికి సంబంధించిన గ్రాడ్యుయేట్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా, ఆనందోత్సాహాలతో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు తమ ప్రతిభను చాటుతూ అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. రంగురంగుల దుస్తులు, సమన్వయంతో కూడిన అడుగులు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ప్రతి ప్రదర్శన ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లతో ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థులు విద్యలోనే కాకుండా సాంస్కృతిక రంగాల్లో కూడా ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆశీర్వదించారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రదర్శనలను ఆస్వాదిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల యాజమాన్యం,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రఘువీర్ చారి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## రాంకోటి తండాలో ఐకెపి కేంద్రం ప్రారంభం

**పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మేప్మా) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ , మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా.**

నీలగిరి వార్త, సూర్యాపేట

సూర్యాపేట పట్టణంలోని 4వ వార్డు రాంకోటి తండలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మేప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపాలిటీ లో 12 ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, వార్డు కౌన్సిలర్ బుక్య జ్యోతి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వాజిద్ మియా, నరేందర్ నాయుడు,చెంచల నిఖిల్, నారాయణ ప్రవీణ్ రెడ్డి, సలీం, సోమిశెట్టి లింగయ్య, నజీర్, ధారవత్ కృష్ణ, సురేష్, అఖిల్,మోతిలాల్, మెప్మా కో ఆర్డినేటర్ రమేష్ నాయక్, శ్వేతా, ఐకెపి నిర్వాహకులు జాటోతు చిలకమ్మ,లక్ష్మి , శైలజ, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.





## బూరుగడ్డ ఆలయంలో వైభవంగా పూజా కార్యక్రమాలు

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.

. మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో సోమవారం రోజున సుప్రభాత సేవ. బాల భోగం. తీర్థ ప్రసాద గోష్టి. శ్రీ రుక్మిణి సత్యభామ గోదా సమేత వరాహ శ్రీ వేణుగోపాల స్వామి వారికి శ్రీ రాజ్యలక్ష్మి నరసింహ స్వామి వారికి ఆల్వారాదూలకు స్నాపనము. శతఘటాభిషేకం, ఆరగింపు డోలోత్సవము (పవళింపు సేవ) అంగ రంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో యజ్ఞచార్యులు శ్రీమాన్ ముడుంబై పవన్ కుమారా చార్యులు, అనంత ఆచార్యులు. శ్రీరంగాచార్యులు. లక్ష్మీ నాదాచార్యులు. జనార్ధనా చార్యులు. మధుసూదనాచార్యులు. లక్ష్మీ నరసింహ చార్యులు. మోహనాచార్యులు. హరీష్ కుమారా చార్యులు. శ్రీనివాసాచార్యులు. ఆలయ కార్యా నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్తలు:- యరగానీ సతీష్. ప్రార్ధన బోయిన గంగయ్య. గూడేపు నాగలింగం. పిట్టల గురవయ్య. అద్దంకి సంధ్య. కస్తల శంకర్, అద్దంకి నాగేశ్వరరావు. వై గోపాలం. వై పూర్ణ. వెంకన్న. అంజయ్య. వీరబాబు. సైదులు. వెంకటయ్య. శ్రీనివాసరావు. రవికుమార్. వై సుజాత. విజయలక్ష్మి. పుష్ప. ప్రమీల. నరసమ్మ. సక్కుబాయమ్మ. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి. వై రమేష్. వై ఉపేందర్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,



## బస్సులో మర్చిపోయిన ల్యాప్టాప్ ప్రయాణికుడు

### అందజేసిన దేవరకొండ ఆర్టీసీ ఉద్యోగులు

దేవరకొండ నీలగిరి వార్త

లాప్టాప్ బస్సులో మర్చిపోయి తిరిగి ఆర్టీసీ అధికారుల వద్ద నుండి పొందిన ప్రయాణికుడు ఆర్టీసీ ఉద్యోగులను ప్రశంసిస్తున్నారు.దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ నుంచి బయలుదేరిన నడిగడ్డ మ్యారేజ్ స్పెషల్ బస్సులో ఓ ప్రయాణికుడు రూ.50,000 విలువైన లాప్ టాప్ తో కూడిన బ్యాగును బస్సులో మర్చిపోయి నడిగడ్డ లో దిగిపోయినాడు .డ్రైవర్ బి .యాదయ్య ఈ.176102 గమనించి భద్రపరిచి డిపో అధికారులకు తెలియజేశారు. విచారణ జరిపి దేవరకొండ డిపో లో బాధిత ప్రయాణికునికి లాప్ టాప్ తో కూడిన బ్యాగును అందజేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విధుల పట్ల నిజాయితీ చాటినందుకు అభినందనలు తెలిపారు.




## పెనుయేలు సంస్థ సామాజిక కార్యక్రమాలు అభినందనీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసును వెంకటరత్నం బాబు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 06

మునగాల:కోదాడ నియోజకవర్గంలోనే అతి పెద్ద క్రైస్తవ సంస్థ పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వారు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. కోదాడలోని పురమ రంగారావు ఫంక్షన్ హాల్ లో ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని పెనుయేలు సంస్థ వారు నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, మునిసిపల్ కౌన్సిలర్ లను పెనుయేలు సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం. రాజేష్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరికీ ఈస్టర్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఎం.రాజేష్ వారిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈస్టర్ పండుగ యొక్క గొప్పతనాన్ని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చి బిషప్ జె. సుదర్శనం, అధ్యక్షులు బిషప్ జె జె సామ్యూల్ సన్, కోదాడ పట్టణానికి చెందిన బిషప్ డా కె జోసెఫ్, బిషప్ సీ.హెచ్.లూకా కుమార్, బిషప్ జి.ఆర్.అబ్రహాం, ఎం. రాముజెకర్యా, జె. దానియేలు, పెనుయేలు సంస్థలోని పాస్టర్లు, క్రైస్తవులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## దేవాలయాలకు దీపారాధన నూనె అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకుంటూ ప్రతినిత్యం దేవాలయం సందర్శించి భగవంతుని కృపకు పాత్రులు కావాలని ఇడం రాములు స్వరూప స్మారక సేవా సంస్థ వెల్లంకి సర్పంచ్ ఇడం రాధా శ్రీనివాసులు అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని ఖిల్లా బజార్ లోని శ్రీ ఆంజనేయ రమా సహిత సత్యనారాయణ స్వామి, ఖిల్లా దుర్గంలోని మైసమ్మ దేవాలయంలో మార్కండేయ స్వామి దేవాలయాలలో మూడేసి చొప్పున దీపారాధన నూనె డబ్బాలను అందించారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే తరహాలో దేవాలయాలలో దీపారాధన నూనెను అందిస్తున్నామని అలాగే తమ సంస్థ ద్వారా పేద విద్యార్థులకు విద్యకు అనాధలకు హార్థిక సహాయం అందిస్తూ వృద్ధులకు వస్త్ర దానం అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భగవంతుని యొక్క కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇడం రాములు, చిలుకూరి కాశీనాథ్, పులిజాల వెంకటేశ్వర్లు, సిరందాసు వెంకటేశ్వర్లు, అప్పం అజయ్ , మునిసి రమేష్ ,మార్కండేయ, పున్న వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం






## నెరవేరిన పేదవాడి సొంటింటి కల

### అన్నపురెడ్డిపల్లి మండలం లో గృహప్రవేశ కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

**అన్నపురెడ్డిపల్లి,ఏప్రిల్ 6,నిలగిరి వార్త న్యూస్**

అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా తొట్టిపంపు, మర్రిగూడెం, అబ్బుగూడెం గ్రామపంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆయా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు,అదేవిధంగా గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన రహదారులను ప్రారంభించారు అనంతరం ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లలో గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు పేదలకు సొంతింటికల నెరవేర్చటం ప్రభుత్వ లక్ష్యమని అర్హతగల ప్రతి కుటుంబానికి రాబోయే మూడు సంవత్సరాలలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# రైతుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం ఏనాడు ఆలోచన చేయలేదు

### రైతులను దృష్టిలో ఉంచుకుని మొక్కజొన్న కేంద్రాల ఏర్పటు.

### రాష్ట్ర రెవిన్యూ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు డయాకర్ రెడ్డి.

**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రైతుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం ఏనాడు ఆలోచన చేయలేదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని మోబాషరం లో పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను సోమవారం. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గత పాలకులు వ్యవసాయం ను పట్టించుకోకుండా వదిలేశారని అన్నారు. వరి వేస్తే ఉరే అన్న సందర్భం నుంచి నేటి ప్రజా ప్రభుత్వం గిట్టు బాటు ధరలతో పాటు, బోనస్ ను అందించి వ్యవసాయం ను ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, వ్యవసాయం యాంత్రీకరణ పనిముట్లు సబ్సీడీ పై అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల ను దృష్టిలో ఉంచుకుని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వహాకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సోసైటీ మాజీ

చైర్మన్ భాగం హేమంతరావు, కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, తన్నీరు కృష్ణమూర్తి, భద్రయ్య, సంబూరి రామారావు, గుడిమళ్ల మధు, వెంకన్న, బొండయ్య, వెంకటేశ్వర్లు, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల నరేష్, చిట్యాల రమేష్, పగిళ్ల పృథ్వీ, యర్రబోయిన నర్సయ్య, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, వివిధ పంచాయతీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ దుర్గేశ్వర స్వామి దేవాలయం లో అక్రమాలకు తావు లేదు.

### చైర్ పర్సన్ స్వప్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ దుర్గేశ్వరా దేవాలయం లో ఎలాంటి అక్రమాలకు,అవినీతి కి తావులేదని దేవాలయం చైర్ పర్సన్ మడిపల్లి స్వప్న అన్నారు. దేవాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో చైర్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ ఇటీవల సోషల్ మీడియా లో కొందరు దేవాలయం కుంభకోణం, అక్రమాలు అంటూ మా పైన చేసిన ఆరోపణలకు మాజీ ఎం ఎల్ సి కొండా మురలీధర్ రావు ఆదేశాల మేరకు పత్రికా ముఖంగా వివరణ ఇవ్వడానికి పత్రికా సమావేశం (ప్రెస్ మీట్ )నిర్వహిస్తున్నామని తెలిపారు. దేవాలయం ఎలాంటి నిధులు లేకున్నా తాము వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. దేవాలయం లో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేసి పెళ్లిళ్లకు, ఇతరత్రా కిరాయి ఇస్తున్నామని తెలిపారు. భక్తుల కోసం అనేక ఉత్సవాలు, నిత్య కైంకర్య పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.తమ భర్త దేవాలయం లో ఎలాంటి పెత్తనం గాని, ఆజమాయిషీ గాని చేయడం లేదని ఆయన భక్తుడు గానే వచ్చి పూజలు చేస్తాడని తెలిపారు. తమను అప్రతిష్ట పాలు చేసేందుకు కొందరు పనిగట్టుకొని మాట్లాడుతున్నారని తెలిపారు ఈ సమావేశం లో ఈ వో ప్రసాద్,సభ్యులు గజ్జల శ్రవణ్, పోలేపాక సన్నీ,తురాయి రజని, నిఖిలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# రతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నేలకొండపల్లి పొట్టి శ్రీరామ సెంటర్లో పార్టీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో బిజెపి జెండా ఎగరవేశారు.. ఈ కార్యక్రమం లో నున్న రవికుమార్ బిజెపి మండల అధ్యక్షుడు  పాగర్తి సుధాకర్ మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎస్.కె షరీఫుద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు జిల్లా నాయకులు మండల  మన్నె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి మల్లె పోయిన గోవిందరావు  మండల  ప్రచార కార్యదర్శి సూర్య పల్లి జ్ఞానరత్నం మండల నాయకులు పుట్టా సత్యనారాయణ అల్లు కృష్ణ రావు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంక రమణ కొదమగుండ్ల  స్వామి దాసు బిజెపి సీనియర్ నాయకుడు కోటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు...



# ఆరు గ్యారంటీలు... 420 హామీలు విస్మరించిన కాంగ్రెస్.

### కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యపుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు. 120 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్రెడ్డి ఆరోపించారు. మండలం లోని పలు గ్రామాలలో పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం ను గాలికొదిలి పాలకులు సొంత ఏజెండా ను అమలు చేసుకుంటున్నారని ఆరోపించారు.47 ఏళ్లలో బీజేపీ అత్యుత్తమ ప్రతిభకలిగిన ప్రధాన మంత్రులను అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ గృహాలకు మూడు రంగులు వేస్తేనే ఫైనల్ బిల్లు ఇస్తామని చెప్పటం దివాలాకోరుతనం కు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్న విషయం ను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు షేక్ షర్ఫుద్దీన్, నాయకులు దుర్గారావు, రవికుమార్, కృష్ణారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పుట్టా సత్యనారాయణ, కందరబోయిన వెంకటరమణ, కొదమగుండ్ల స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జోష్ తో అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన - ఎమ్మెల్యే జారే

### మర్రిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 6, నీలగిరి వార్త న్యూస్**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని  మర్రిగూడెం గ్రామపంచాయతీలో అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ  పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు మరియు ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణాలు పూర్తిచేసుకున్న లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిగూడెం సర్పంచ్ కొండ్రు సృజన, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలాజి,ఎంపీడీఓ,ఎంపీవో,పి ఆర్ ఏ ఈ, ఇందిరమ్మ హౌసింగ్ డి ఈ, హౌసింగ్ ఏఈ,ఎంఈఓ ,ఏపిఎం, పాఠశాల ఉపాధ్యాయులు, మండల నాయకులు వీరబోయిన నాగేశ్వరరావు,గాలం కాటమరాజు, అన్నపురెడ్డిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల నరేష్, జిల్లా నాయకులు పర్స వెంకటేశ్వర్లు, వేముల రమణ,గ్రామంలో ముఖ్య నాయకులు,అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది....





# రంగశాయిపేటలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ 47వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల నెహ్రూ విగ్రహం వద్ద బిజెపి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఇంచార్జ్ కొల్లూరి యోగానంద్, శ్రీరాముల మురళి మనోహర్ లు బిజెపి జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఇంచార్జ్ కొల్లూరి యోగానంద్ మాట్లాడుతూ ఎంతోమంది కార్యకర్తలు, నాయకుల బలిదానాలతో ఏర్పడిన బిజెపి పార్టీ ప్రపంచ పటంలో భారతదేశం ప్రపంచ దేశాలకు సూచికగా, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ల ఆశయాలను అటల్ బిహారి వాజ్ పాయ్, ఎల్ కె అద్వానీ లను స్పూర్తిగా తీసుకొని మన ప్రియతమ భారత ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, యోగి ఆదిత్య నాథ్ లు ముఖ్య పాత్ర పోషిస్తూ బిజెపి పార్టీని ముందుకు తీసుకో పోతున్న శుభ తరుణంలో వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో బిజెపిని బలోపేతం చేయడానికి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఇంచార్జ్ కొల్లూరి యోగానంద్, శ్రీరాముల మురళి మనోహర్ లు రంగశాయిపేటలో జెండా ఎగరవేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం ఇంచార్జ్ గా నూతనంగా నియమితులైన కొల్లూరి యోగానంద్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు, బిజెపి సీనియర్, నాయకులు శ్రీరామోజు మోహనాచారి, కర్నే రవీందర్, డివిజన్ నాయకులు దూడ పరమేశ్వర్, శేర్ల అనిల్ కుమార్, మిట్టపల్లి కపిల్, బోయిన రాజు, దుబ్యాల అశోక్, మాచర్ల దీన్ దయాల్, చిన్నారావు, హోలీపాక జనార్ధన్, మైదం సుదర్శన్, మేకల లింగమూర్తి, కొంగొండి శ్రీను, ఈగ రవి, రాకమధు రాధిక, బేల శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.





# 10 నుండి ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండవ సెమిస్టర్, నాలుగవ సెమిస్టర్, ఆరవ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 10 తేదీ నుండి ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంకరి జ్యోతి తెలిపారు.ఈ పరీక్షలు రోజుకు రెండు విడతలుగా నిర్వహించబడతాయి. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ విడత జరుగుతాయని పేర్కొన్నారు.విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్షా నియమాలను పాటిస్తూ క్రమశిక్షణతో పరీక్షలకు హాజరుకావాలని ప్రిన్సిపల్ సూచించారు.పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ను విద్యార్థులు ముందుగానే పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బహిరంగం గా చెత్త వేసేవారికి జరిమానాలు విధించండి.

నగర మేయర్ గుండు సుధారాణి.

29 వ డివిజన్ లో సి సి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బహిరంగం గా చెత్త వేసేవారికి జరిమానాలు విధించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని పడిశాల వీరభద్రయ్య గల్లి లో కొనసాగుతున్న సి సి రోడ్డు పనులతో పాటు గంగ పుత్ర సంఘం తో పాటు స్థూపం వరకు శానిటేషన్ తీరును పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డివిజన్ లోని పడిశాల వీరభద్రయ్య గల్లి తో పాటు సి సి రోడ్డు అవసరమైన ప్రాంతాలలో సిసి రోడ్లను వేయడం జరుగుతుందని ఇందులో భాగంగా ఏ ప్రాంతాలలో కరెంటు స్తంభాలు అవసరమో సూచిస్తే స్థానికుల అవసరం మేరకు వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని సి సి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నందున ప్రజలు కాంట్రాక్టర్ కు సహకరించాలని అన్నారు.స్థూపం ప్రాంతం లో బహిరంగ ప్రదేశం లో చెత్త ను వేస్తున్నారని ఏ ప్రాంతం నుండి చెత్త ను తీసుకువచ్చి వేస్తున్నారో గమనించి వారికి జరిమానాలు విధించాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో భద్రకాళి ఆలయ ధర్మ కర్త ఓరుగంటి పూర్ణ ఏఈ సౌజన్య జవాన్ కొత్తకొండ శ్రీనివాస్ కాంట్రాక్టర్ ఆదిల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు



# ఎర్లీ బర్డ్ ఆస్తి పన్నుపై 5% రాయితీపై ప్రత్యేక దృష్టి సారించాలి.

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి.

వరంగల్ నగరంలో ఆస్తి పన్ను వసూళ్లను మరింత పెంచేందుకు "ఎర్లీ బర్డ్" పద్ధతిలో అందిస్తున్న 5 శాతం రాయితీపై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు.సోమవారం నగర ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేయర్ మాట్లాడారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నుల వసూళ్లలో అధికారులు చూపుతున్న కృషిని అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో లక్ష్యాలను పూర్తిచేయాలని కోరారు.నగర అభివృద్ధికి ఆస్తి పన్ను ప్రధాన ఆదాయ వనరుగా నిలుస్తుందని పేర్కొన్న మేయర్, పన్ను చెల్లింపులో ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎర్లీ బర్డ్ రాయితీ ప్రయోజనాలను ప్రతి పన్నుదారునికి చేరవేసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.ఇంకా, బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పన్ను చెల్లింపుల్లో నిర్లక్ష్యం చూపుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డోర్-టు-డోర్ సర్వేలు, ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి వసూళ్లను వేగవంతం చేయాలని చెప్పారు.

ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహిస్తూ, పన్నుదారులకు సౌకర్యవంతమైన సేవలు అందించాలని మేయర్ సూచించారు. నగర ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.పన్నులను ఆన్‌లైన్, మీ-సేవ కేంద్రాల ద్వారా చెల్లించవచ్చునని, నగరం లో సుమారు రూ. 80 కోట్ల నల్లా పన్ను బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అట్టి వసూళ్లు చేపట్టాలని, వివిధ నిర్మాణాలకు చెందిన డీవియేషన్ జాబితా ను టౌన్ ప్లానింగ్ విభాగం వారితో సమన్వయం చేసుకొని అట్టి జాబితాను తెప్పించుకొని వాటికి టాక్స్ రివిజన్ చేసి వసూళ్లు జరిపేలా చూడాలని గత సం.అలా చేయకపోవడం వల్ల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వసూళ్లు జరిపామని ఈ సారి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నామని ఐనప్పటికీ గత సం.తో పోలిస్తే కొంత శాతం తక్కువగా వసూళ్లు జరిగాయని ఇలా జరుగకుండా ఉండడానికి ఇప్పటి నుండి నెల వారి లక్ష్యాలను నిర్దేశించుకుని పన్ను వసూళ్లు చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య (అడ్మిన్) పన్నుల అధికారి రామకృష్ణ ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.

డాక్టర్ వన్నాల వెంకటరమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి జిల్లా కార్యాలయంలో మరియు 43వ డివిజన్ నాయుడు పంపు దగ్గర బీజేపీ పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా బిజెపి అధ్యక్షుడు గంటా రవి వారి వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు , జిల్లా ప్రధాన కార్యదర్శిలు బన్న ప్రభాకర్ , బాకం హరి శంకర్ , రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మల్లాది తిరుపతిరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ , సిద్ధం నరేష్ , మాజీ జిల్లా అధ్యక్షులు అశోక్ రెడ్డి , జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు ఎర్రగొల్ల భరత్ గారు, సీనియర్ బిజెపి నాయకులు దేవేందర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు.





వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ ఆధ్వర్యంలో.

అమరవాది లక్ష్మీనారాయణకు ఆత్మీయ సన్మానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లాలో పాత బీటు బజార్ లోనే వినాయక గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ కి ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ గ్రేటర్ తర్వాత అతిపెద్ద నగరంగా జిల్లాగా పేరున వరంగల్ జిల్లాలో తెలంగాణ సాయుధ పోరాటానికి మరియు అనేక ఉద్యమాలకు పుట్టినిల్లుగా ఉన్న ఓరుగల్లు జిల్లాలో ఎన్నికల్లో గెలిచిన తర్వాత మొదటిసారిగా ఈ జిల్లాలో సన్మానం చేసుకోవడం గౌరవంగా స్వీకరిస్తున్నారు ఎన్నికలలో ఓటమి గెలుపు అనేది ఉంటాయి. ఎన్నికల వరకే ఎవరి వర్గం వారు చూసుకోవాలి ఆ తర్వాత అందరము కలిసి ఐక్యంగా ఉండే మహాసభను ముందుకు తీసుకెళ్లాలి అదేవిధంగా అన్ని జిల్లాల్లో ఉండబడే రాష్ట్ర ఆర్యవైశ్య . కుటుంబ సభ్యుల గెలుపు గా భావిస్తున్నాను రేపు రాబోవు కాలంలో నూతనంగా కమిటీని ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని కూడా అతి త్వరలో ఏర్పాటు చేయనున్న మన్నారు అదేవిధంగా ఆర్యవైశ్యుల కోసం విద్యా వైద్య అనేక సమస్యలతో ఉన్న పేదలకు అండగా ఉండేందుకు మహాసభ ముందు ఉంటుందని రాబోకాలంలో అనేక కమిటీల ఏర్పాటు చేసి స్థిరాస్తులు సంబంధించిన వాటి మీద అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని దానితోపాటు 1,70,000 సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక సంఘం ఆర్యవైశ్య మహాసభ ఇంకా ఆర్యవైశ్యులందరూ కూడా ఈ సంఘంలో సభ్యత్వం చేర్పించి మన ఆర్యవైశ్యుల చెత్త చాటాలని అనేక సేవా దృక్పథం తోటి అన్ని జిల్లాలు పనిచేయాలని నా వంతుగా రాష్ట్రంలో అన్ని జిల్లాలకు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తానని ఈ జిల్లాలో సన్మానం చేసుకోవడం చాలా గర్వంగా ఉందని అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వరంగల్. ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తల్లాడ వెంకటరామయ్య పవిత్ర శ్రీనివాస్ తోట సురేష్ కొమురవెల్లి రమేష్ ఓసి జెఏసి రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి మాజీ రాష్ట్ర నాయకులు. వంగేటి అశోక్ కుమార్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ శిరుప అనిల్ జిల్లా కార్యదర్శిలు గార్లపాటి నాగేంద్రబాబు దొడ్డమోహరావు శ్రీనివాస్ గందె శ్రీనివాస్ గుప్తా పెనిశెట్టి కిషోర్ దాచేపల్లి సీతారాం జొన్నల రాజేశ్వరరావు అనిల్ సత్యనారాయణ కృష్ణమూర్తి పాండురంగయ్య కళావతి వృద్ధిని జ్యోతి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు జిల్లాలో ఉండబడే ఎంజీ రోడ్డు సంఘం కొత్తవాడ సంఘం దేశాయపేట శివానగర్ ఆర్యవైశ్య మహాసభ అన్ని విభాగాలు వాసవి మాత పర్సస్ సంఘం రైస్ షాప్ యజమానులు అనేక విభాగాల వారు కూడా అమరావతి లక్ష్మీనారాయణ కి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా నిరంతరం పనిచేస్తున్న ఆర్యవైశ్య మహాసభకు జిల్లాలో ఉండబడి ఆర్యవైశ్య మొత్తం కూడా సహాయ శాఖ ల అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలని పదేవారు విజ్ఞప్తి చేశారు అధ్యక్షులుగా గెలిచిన అమరావతి కి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో 500 మంది పాల్గొన్నారు.ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు పట్టూరి సుధాకర్ ఆర్యవైశ్య పేదరికంలో ఉన్న రెండు కుటుంబాలకి విద్యార్థులకు 10000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అమరావది చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

# కలెక్టర్ కు వినతి పత్రం అందించిన 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

వరంగల్ రైల్వే గేట్ పై నిర్మించిన.

ఆకారపు బ్రిడ్జిపై పాదాచారులకు

ఇరువైపులు మెట్ల నిర్మించాలని.

మొంథ తుఫాన్ వల్ల నష్టపోయిన

బాధితులను ఆదుకోవాలని.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ రైల్వే గేట్ పై నిర్మించిన వై ఆకార బ్రిడ్జిపై పాదచారులకు వారికి ఉపయోగపడు విధంగా రైల్వే ట్రాక్ కు ఇరు వైపులా మెట్ల దారిని నిర్మించాలని ప్రస్తుతం కాలిబాటలో నడిచి వెళ్లే ప్రజలు ఒక కిలోమీటర్ దూరం వెళ్లవలసి వస్తుందని దీని వలన ప్రజలు తమ గమ్యాలకు చేరుకోవాలనుకుంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉర్సు సికేఎం అనుబంధ ముప్పై పడకల ప్రసూతి వైద్యశాల నేడు ఓపి కే పరిమితమైందని దీనివలన ఆస్పత్రి చుట్టూ నివసిస్తున్న గర్భిణీ స్త్రీలు అండర్ రైల్వే గేట్ తో పాటు గ్రామీణ ప్రాంత మహిళలకు ఆసుపత్రి ఉపయోగకరంగా లేనందున ఇట్టి ప్రసూతి వైద్య శాల ను జనరల్ ఆస్పత్రిగా కొనసాగించాలని దీనివలన వేలాదిమంది రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇటీవల ఈ ఆసుపత్రిలో ఔషధ గిడ్డంగిని ఏర్పాటు చేసినందున ఆసుపత్రి నుండి వేరే చోటుకు తరలించాలని ఇటీవల కురిసిన మొంథ తుఫాన్ వర్ష ప్రభావం వలన లోతట్టు ప్రాంతాలైన దొడ్డి కొమురయ్య నగర్ కొత్త కుమ్మరి వాడ నానా మియా తోటలో ఇండ్లు మునిగి ఫర్నిచర్ నిత్యవసర వస్తువులు కోల్పోయి నష్టపోయిన వారికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క కుటుంబానికి 15000 రూపాయల ఆర్థిక సహాయంతో పాటు బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటనతో అధికారులు విచ్చేసి ప్రతి ఇంట సర్వే చేసి అర్హులైన వారి పేర్లను ఖిలా వరంగల్ మండల రెవెన్యూ కార్యాలయం ప్రభుత్వానికి పంపిన మీదట అందరికీ బియ్యం పంపిణీ చేసి కొందరికే వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని ఇంకా డివిజన్లో 26 మంది అర్హులైన వారికి బ్యాంకు ఖాతాలో డబ్బులు ఇప్పటికీ పడలేదని ఇట్టి విషయాలను 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద కి వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులైన ఆర్ అండ్ బి ఈఈ డిఎంహెచ్వో రెవిన్యూ సూపర్డెంట్ లను వినతి పత్రములను పరిశీలించాలని ఆదేశించినారు వినతిపత్రం ఇచ్చిన వారిలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్ శెట్టి మోహన్ కుండె రాజు లు ఉన్నారు.



# ఖమ్మం ప్రెస్ క్లబ్ పై విచారణ

టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో జిల్లా కలెక్టర్ అనుదీప్

తగు చర్యల నిమిత్తం జిల్లా సహకార అధికారికి ఆదేశాలు



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 6 :

ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఆడిటింగ్ తో పాటు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ - హెచ్ 2843) విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణలో చోటు చేసుకుంటున్న అవకతవకలపై విచారణ నిర్వహించాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. గత పది సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై జర్నలిస్టుల సమక్షంలో ఆడిటింగ్ చేపట్టాలని, ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికలు నిర్వహించాలని కోరటంతో తగు చర్యల నిమిత్తం జిల్లా సహకార అధికారికి రిఫర్ చేశారు. దీనికి ముందు ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్న పెడరేషన్ నాయకులు, ముఖద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో కొన్ని యూనియన్లు ప్రెస్ క్లబ్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండకుండా, జవాబుదారీతనం లేకుండా ఇష్టానుసారంగా ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన వారి వివరాలు, ఆదాయం, ఖర్చులు, వాటికి సంబంధించిన రశీదులు, బిల్లులు చూపకుండా మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రెస్ క్లబ్ వార్షిక బడ్జెట్ పేరుతో విడుదల చేస్తున్న గణాంకాలలో పారదర్శకత లోపిస్తోందని అన్నారు. తప్పుడు లెక్కలతో ప్రెస్ క్లబ్ ప్రతిష్టను దిగదార్చుతున్నారని చెప్పారు. క్లబ్ కు సంబంధించిన నియమ నిబంధనలు ఏవీ ఖమ్మం ప్రెస్ క్లబ్ విషయంలో అమలు కావడం లేదని అన్నారు. 300 మందికి పైగా జర్నలిస్టులకు చెందిన ఖమ్మం ప్రెస్ క్లబ్ వ్యవహారాలపై చాలా కాలంగా కొందరు అనధికారిక పెత్తనం చేస్తూ... అవకతవకలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకునేంత వరకు టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తూనే ఉంటుందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఎన్నికల నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, జిల్లా నాయకులు కూరాకుల గోపీ, నలుబోల మధుశ్రీ, షేక్ జానీపాష, దగ్గుబాటి మాధవరావు, గణేష్, ఫయాజ్, అర్షద్, కొరకొప్పుల రాంబాబు, గోపీ, కె. కిరణ్, యాకూబ్ పాష, పాష, యూసుప్, నాగలక్ష్మీ, ఉపేందర్, ప్రసాద్, షకీల్, సతీష్, పవన్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం.

**కోటగిరి, ఏప్రిల్ 6 ,నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల్ తహసిల్దార్ గంగాధర్ , ఏఎంసీ చైర్మన్ హన్మంత్ , గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్ , మాజీ విండో ప్రెసిడెంట్ కూచి సిద్దయ్య ,మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, వారి ఆధ్వర్యంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద గ్రామ పెద్దలు, రైతుల ఆధ్వర్యములో ఉదయం 10 గంటలకు ప్రారంబించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో సంఘ సెక్రటరీ మరియు సిబ్బంది రైతు సోదరు లను తదితరులు పాల్గొన్నారు.



# యువతలో స్ఫూర్తి నింపేందుకే 'కేసీఆర్ కప్'





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

క్రీడా ప్రాంగణాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది.. బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్థానిక యువతను క్రీడల వైపు మళ్లించి, వారిలో క్రమశిక్షణ, ఐకమత్యం మరియు క్రీడాస్ఫూర్తిని నింపేందుకు 'కేసీఆర్ కప్' క్రికెట్ టోర్నమెంట్ ఒక అద్భుత వేదికగా నిలుస్తుందని తెలంగాణ ప్రణాళికా బోర్డు మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం సిరిసిల్లలోని బిఆర్ఎస్ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లోగోను జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 10 నుండి 25 వరకు జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు, 12 మండలాల పరిధిలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతో మంది యువ ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారని, ఇది జిల్లాలో క్రీడాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. యువత వ్యసనాలకు బానిస కాకుండా, క్రీడల్లో రాణించాలనేదే తమ సంకల్పమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యువత సంక్షేమం కోసం ప్రతి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను కేసీఆర్ ఏర్పాటు చేశారని అన్నారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి నిర్వహణను పూర్తిగా విస్మరించిందని, ప్రస్తుతం ఆ క్రీడా ప్రాంగణాలు మురుగునీటికి, చెట్ల పొదలకు నిలయంగా మారడం శోచనీయమన్నారు. కేసీఆర్ గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన ప్రాంగణాలను నిర్వీర్యం చేయడం సరికాదని,సీఎం రేవంత్ రెడ్డికి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే చిత్తశుద్ధి ఉంటే, వెంటనే తెలంగాణ క్రీడా ప్రాంగణాలన్నింటినీ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ జిందం చక్రపాణి , మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ , కౌన్సిలర్ సభ్యులు, సెస్ డైరెక్టర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మారుపాక అంగన్వాడీ కేంద్రంలో 99రోజుల ప్రగతి ప్రణాళికలో పోషకహారం అన్న ప్రాసన కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సుపర్ వైజర్ ఆదేశాలు సర్పంచ్ మల్లేశం ఉపసర్పంచ్ జ్యోతి వార్డ్ మెంబర్లు ఏఎన్ఎం సుజాత ఆశ లక్ష్మి ఎల్ఎంఎస్సి కమిటీ మెంబర్స్. గర్భవతులు, బాలింతలు-తల్లులు దర్వేశ్ అనే బాబుకు అన్నప్రసన చేయడం, మరియు పిల్లలకు, బరువు తియ్యడం జరిగింది. అంగన్వాడీ టీచర్ స్వరూప ఆయా బాల అందరు కలిసి ఈ కార్యకమాని విజయ వంతం చేయ్యడం జరిగింది 6.నెలల నుండి 5 సం ..పిల్లలకు గుడ్లు బాలఅమృతం ఇవ్వడం జరిగింది అని తెలిపారు







# నేడు తిప్పాపురం గోశాలలో స్వామివారి కోడెల పంపిణీ

## ఏర్పాట్లను పరిశీలించిన ఇన్చార్జి ఈఓ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలోని తిప్పాపురం గోశాలలో నేడు మంగళవారం (07-05-2026) స్వామివారికి భక్తులు సమర్పించిన కోడెలను రైతులకు పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఆలయ ఇన్చార్జి ఈవో అంజనా రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరగనున్నందున, పెద్ద సంఖ్యలో రైతులు మరియు భక్తులు గోశాలకు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. స్వామివారి కోడెలను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు వాటిని సక్రమంగా అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆలయ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఈవో అంజనా రెడ్డి గోశాలలో ఉన్న కోడెల ఆరోగ్య పరిస్థితి, సంరక్షణ విధానం తదితర విషయాలను వెటర్నరీ డాక్టర్ మరియు అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కోడెల ఆరోగ్యం బాగుండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రైతులు మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు






# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బాలరాజు పల్లి గ్రామానికి చెందిన ఏశ మల్లేశం తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,05,000 రూపాయల విలువ గల గాూజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.4054/CMRF-LOC/2026, Dated:06-04-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:02-04-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Esha Mallesham, S/O Komuraiah, H.No.3-96, Balarajupally, MAripalle, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,05,000/- (Rupees Two Lakh Five Thousand Only) to undergo ptca to lcx and ptca to om1 with deb.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Esha Mallesham,
S/O Komuraiah,
H.No.3-96, Balarajupally, MAripalle, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈసందర్భంగా పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ 1980లో భారతీయ జన సంగ్ గా స్థాపించబడ్డ పార్టీ కేవలం రెండు ఎంపీ సీట్లలో ప్రారంభించి భారత దేశంలో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో వరుసగా మూడోసారి ప్రధాని నాయకత్వంలో కొనసాగుతుందని అన్నారు రాజకీయ పార్టీ అయినప్పటికీ కేవలం దేశం కోసం ధర్మం కోసం మాత్రమే పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నింటి హనుమాన్లు రేగుల రాజ్ కుమార్ బోనాల శివ వివేక్ రెడ్డి అన్నం నరసయ్య నామాల శేఖర్ నేరేళ్ల సాయి బిల్ల కృష్ణ గుడిసె మనోజ్ కేసరి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు





# మార్కండేయనగర్ అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతం కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథిగా 25 వార్డ్ కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్ అంగన్వాడి స్కూల్లోఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు శ్రీమంతం కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథిగా 25 వార్డ్ కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ పాల్గొని ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీలకు ఒక పూట పాలు మరియు గ్రుడ్డు తో పోషకాహారం అందిస్తూన్నారు అని తెలిపారు రక్త హీనత నివారణకు ప్రభుత్వం పోషక విలువలు కలిగి ఉన్న ఆహారం అందిస్తూన్నది అని తెలిపారు ఇందులో పాల్గొన్న వాళ్లు కౌన్సిలర్ బాలకృష్ణ రాజు ఆర్పి సుష్మ ఆశా వర్కర్ వైష్ణవి గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లులు అంగన్వాడి టీచర్ కే జ్యోతి ఆయా ఎన్ జ్యోతి మరియు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# కామారెడ్డి మున్సిపల్ మాజీ,ప్రస్తుత రామాయంపేట కమిషనర్ మరణం తీరని లోటు

## ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**


కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ దేవేందర్ చిత్రపటానికి పూల మాల వేసి మున్సిపల్ సిబ్బందితో నివాళి అర్పించడం జరిగింది. తను కామారెడ్డి కమిషనర్ గా చేసిన సేవలు గుర్తు చేసుకొని, అనారోగ్యంగా ఉన్న పరిస్థితుల్లో కూడా తన విధులను నిర్వర్థించాడని, ఉద్యోగం పట్ల అంఖితబావం గల వ్యక్తి హటాన్మరణం చెందడం పట్ల వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సుచిత్ర పరిసర ప్రాంతాల్లో దోమల సమస్య ను పరిష్కరించాలని ప్రజావాణి లో ఫిర్యాదు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రజల ఆరోగ్య రక్షణ కోసం విజ్ఞప్తి ఈరోజు జీడిమెట్ల సర్కిల్ ప్రజావాణి లో సుచిత్ర పరిసర ప్రాంతాల్లోని వెంకటేశ్వర ఎన్క్లేవ్, వెన్నలగడ్డ, బౌధానగర్, దుర్గా ఎస్టేట్, జీడిమెట్ల గ్రామం, గోదావరి హోమ్స్ మరియు సమీప కాలనీలలో గత కొన్ని నెలలుగా ఫాగింగ్ నిర్వహించకపోవడంతో దోమల సమస్య తీవ్రంగా పెరిగిందన్నారు దీంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడుతున్నారని పేర్కొన్నారు సంబంధిత అధికారులను వెంటనే స్పందించి, ఈ ప్రాంతాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని కోరుతు జీడిమెట్ల 132 (287) డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి ప్రజావాణి లో వినతి పత్రం అందజేశారు


To
The Honorable Jeedimetla Circle
Deputy Commissioner, GHMC

Subject: Request for Fogging to Control Mosquitoes in Colonies near Suchitra

Respected Sir/Madam,

I would like to bring to your kind notice that in Venkateshwara Enclave Colony near Suchitra and surrounding colonies such as Vennalagadda, Boudhanagar, Durga Estate, Jeedimetla Village, Godavari Homes, and other nearby areas, fogging has not been carried out for the past few months to control mosquitoes.

Due to this, the mosquito population has increased significantly, and residents are facing serious health issues, including the spread of malaria, dengue, and other diseases.

Therefore, I request you to kindly take immediate necessary action and arrange for regular fogging in these areas to prevent further health risks.

Thanking you.

Yours faithfully,

V. Narender Reddy
Venkateshwara Enclave Colony
Suchitra




## మియాపూర్ లో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్బిఆర్ అపార్ట్మెంట్ వద్ద జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ దేశ సేవకు అంకితమైన పార్టీ. ప్రతి కార్యకర్త దేశభక్తి, సేవా భావంతో పనిచేస్తూ పార్టీని మరింత బలపరచాలి. ప్రజల సమస్యల పరిష్కారమే మన ప్రధాన లక్ష్యం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ గౌడ్ , మాణిక్ రావు , మనోహర్, గుండె గణేష్ , రాజేష్, అభిరామ్, విజేందర్,జాజిరావు శ్రీను, రాము, పి.నాగులు, వినోద్, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. .. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్బిఆర్ అపార్ట్మెంట్ వద్ద జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ దేశ సేవకు అంకితమైన పార్టీ. ప్రతి కార్యకర్త దేశభక్తి, సేవా భావంతో పనిచేస్తూ పార్టీని మరింత బలపరచాలి. ప్రజల సమస్యల పరిష్కారమే మన ప్రధాన లక్ష్యం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ గౌడ్ , మాణిక్ రావు , మనోహర్, గుండె గణేష్ , రాజేష్, అభిరామ్, విజేందర్,జాజిరావు శ్రీను, రాము, పి.నాగులు, వినోద్, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, రవికుమార్ గౌడ్, మన్నె నరేందర్, వంశీ, రత్నాచారి, వినయ్ తదితరులు కలిసి రవి కృష్ణ కుమారుడు అజయ్ కృష్ణ శ్రీమతి మానస ల సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం మియాపూర్లోని దత్త సాయి నగర్లో ఉన్న విజయ రెసిడెన్సీలో, కుటుంబ సభ్యులు మరియు బంధువుల సమక్షంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభ సందర్భంగా నాయకులు నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, సౌభాగ్యం, ఆరోగ్యం మరియు శాంతితో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలు పార్టీ నాయకులు, సన్నిహితులు, విశిష్ట అతిథులు హాజరై, దంపతులకు తమ ఆశీస్సులు శుభాకాంక్షలు అందించారు.



## దేవరకొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో చలివెంద్రం ప్రారంభం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఖాజాగూడ గ్రామంలో సోమవారం రోజున బాలకృష్ణ దేవరకొండ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిరుడి కిరణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎం. ఆర్.పి. ఎస్ నాయకులు మస్కూరి రాజేష్ మాదిగ, అరుణ్ మాదిగ, కొండని రాజు, బొప్ప సుడాకర్, బొప్ప పురుషోత్తం లు పాల్గొన్నారు.




## అభివృద్ధిలో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్నగర్: రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని భీమారం, ఉప్పరిగడ్డ, చించొడ్ గ్రామాల్లో ఆయన పర్యటించి కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ప్రధానాంశాలు:అభివృద్ధి పనులు: భీమారం, ఉప్పరిగడ్డలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. చించొడ్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాన్ని ప్రారంభించారు.?గృహప్రవేశాలు: ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాల్లో పాల్గొని, వారికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.
?నిధుల కేటాయింపు: ఉప్పరిగడ్డ గ్రామానికి రూ. 50 లక్షల నిధులు, అదనంగా మరో 20 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.?ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఉప్పరిగడ్డ సర్పంచ్ చందునాయక్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.



## నూతన విద్యుత్ ఉపకేంద్రాల స్థలాలను పరిశీలించిన టీజీఎన్పీడీసీఎల్ డైరెక్టర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న క్షేత్రంతో పాటు చందుర్తి మండలంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల (సబ్ స్టేషన్ల) స్థలాలను టీజీఎన్పీడీసీఎల్ (వరంగల్) ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. మోహన్ రావు సోమవారం పరిశీలించారు. ముందుగా వేములవాడలోని ఎస్ఆర్ఆర్ దేవస్థానం వద్ద ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించిన ఆయన, ఈ ఉపకేంద్రం అందుబాటులోకి వస్తే ఆలయానికి విద్యుత్ అంతరాయం ఉండదని పేర్కొన్నారు. అనంతరం చందుర్తి మండలం ఎనగల్, లింగంపేట గ్రామాల్లోని స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో రైతులకు లో-వోల్టేజీ సమస్య తప్పుతుందని, గృహ, వాణిజ్య వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. విద్యుత్ కేంద్రాల నిర్మాణ పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వేములవాడ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మాస్పాండ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి కడారి రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మాస్పాండ్ కలెక్షన్ వేములవాడలో సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి కడారి రాములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి అనసూర్య వేములవాడ పట్టణ కార్యదర్శి సిపిఐ ఎల్లా దేవరాజ్ వడ్డేపల్లి లక్ష్మణ్ పండుగ చంద్రయ్య సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## సనుగుల గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల గ్రామ పరిధిలో ఇంటింటా ముందస్తు బడిబాట కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగినది ఇందులో ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే భోదన అందిస్తున్నామని ఉచిత పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకలు అదిస్తూ ఉచిత రెండు జతల యూనిఫాం అందిస్తున్నామని విశాలమైన తరగతి గదులలో డిజిటల్ భోదనతో పాటు శారీరక ధారుడ్యం కోసం ఆటలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తున్నామని, ప్రతి వారం పిల్లల ప్రగతి కొలమాణానికి మూల్యాంకన నిర్వహిస్తున్నామని వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ వహించి తదనుగుణంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని అదేవిదంగా శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం, రాగిజావ అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్. ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి పాల్గొన్నారు






## మందమర్రిలో చలివేంద్రం ఏర్పాటు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: మందమర్రి మార్కెట్ ఆంధ్ర బ్యాంక్ కేంద్రంగా సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. స్వర్గీయ కడలి రామయ్య, మాదిరెడ్డి మాధవరావు, తాడికొండ డేవిడ్ రాజు, తమ్మిశెట్టి సుభాష్ ల జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్తుకు సుదర్శన్ మాట్లాడుతూ మండుటెండల్లో బాటసారుల కోసం మజ్జిగ, చల్లని నీరు అందిస్తున్నట్లు తెలిపారు. వర్తక వ్యాపార సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కుమార్, సీనియర్ నేత కడలి శ్రీనివాస్, దేవాలయం నిర్మాణకర్త సుకుమార్, ప్రముఖ వ్యాపారి లూథర్ లు దాతలగా ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన కామారెడ్డి జిల్లా కోర్ట్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గురువారం జరిగిన అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కమిటీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షులుగా బత్తుల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బండారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజు, సంయుక్త కార్యదర్శిగా భార్గవ్ చంద్ర భూపాల్, కోశాధికారిగా విఠల్ రావు, లైబ్రరీ సెక్రటరీగా దేవేందర్ గౌడ్, క్రీడల కార్యదర్శిగా యాదగిరి,మహిళా విభాగం ప్రతినిధిగా షబానా బేగం, కార్యవర్గ సభ్యులుగా గంగరాజు, సింజిత్, షేక్ ఇర్ఫాన్ హుస్సేన్. ఈ కార్యవర్గం సంవత్సరం పాటు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం లో జిల్లా జడ్జి వరప్రసాద్, డిఎల్ఎస్ఏ సెక్రటరీ నాగరాణి,సీనియర్ సివిల్ జడ్జి సుమలత, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి దీక్ష సీనియర్ న్యాయవాదులు, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.




## వేములవాడ టూ వీలర్ ఆటో కన్సల్టెన్సీ నూతన అధ్యక్షునిగా కోడం కనకయ్య ఎన్నిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని టు వీలర్ ఆటో కన్సల్టెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది ఇందులో అధ్యక్షునిగా కోడం కనకయ్య ఎన్నిక కావడం జరిగింది ఉపాఅధ్యక్షుల గా చిందం భగవాన్ ప్రధాన కార్యదర్శి తాటికొండ గణేష్ కోశాధికారి బత్తుల నాగరాజు సంయుక్త కార్యదర్శి వాసం శ్రీనివాస్ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడు కోడం కనకయ్య మాట్లాడుతూ నా మీద అభిమానం ఉండి నన్ను యూనియన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను యూనియన్ బలోపేతానికి అన్ని విధాల సహకరించి ఏ సమస్యకైనా దేనికైనా ముందు నడిపిస్తానని చెప్పడం జరిగింది యూనియన్ ను అన్ని రకాల అభివృద్ధి చేసి చూపిస్తా అని చెప్పినారు అధ్యక్షునీ గా ప్రతిదానికి అందుబాటులో ఉండి దేనికైనా దగ్గరుండి పనిచేస్తున్నాను అందరి సభ్యుల ముందు ఆయన మాట్లాడినారు ఈ కార్యక్రమంలో కార్యవర్గంతో పాటు సభ్యులు కూడా అందరూ పాల్గొన్నారు




## సర్వేయర్ నిర్లక్ష్య ధోరణి

### మీ సేవలో చలాన్లు కట్టిన సర్వేకు రాని సర్వేయర్

### ప్రజావాణిలో ఫిర్యాదు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



సర్వే చేయాలని రెండుసార్లు మీ సేవలో చలాన్స్ కట్టడం జరిగిందని, సర్వేయర్ వచ్చి సర్వే చేయడం లేదని జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన భవాని పేట గ్రామానికి చెందిన గంగని చిన్న నర్సింలు. ఈ సందర్భంగా గంగాని చిన్న నర్సింలు మాట్లాడుతూ మా యొక్క సర్వేనెంబర్ 841/23 లో 2 ఎకరాల 37 గుంటల భూమి ఉందని, సర్వే చేయాలని రెండు సార్లు మీ సేవలో చలాన్ కట్టి పాల్వంచ ఎమ్మార్వో కార్యాలయంలో ఇవ్వడం జరిగిందని, చలాన్స్ కట్టి నాలుగైదు నెలలు అవుతుందని, సర్వేయర్ మాభూమి వద్దకు వచ్చి వెళ్లిపోవడం జరిగింది గాని , మా భూమిలో సర్వే చేయడం లేదని ఈ విషయం పైన సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు నా భూమిలో సర్వే చేయించాలని కోరుతున్నాను అన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా రాజన్న భీమన్న ప్రత్యేక పూజలు జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమన్న ఆలయం లో సోమ వారం రోజున పుట్టిన రోజు సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి.గీతే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం (వేములవాడ భీమేశ్వర స్వామి) వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో సీఐ వీర ప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు కూడా పాల్గొన్నారు. మరియు ఆలయ అధికారులు, పూజారులు ఎస్పీకి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు జిల్లా ప్రజల శ్రేయస్సు,శాంతి భద్రతల కోసం ప్రార్థనలు చేసినట్లు ఎస్పీ తెలిపారు.




# కక్షిదారులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరం






**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వేసవి వేడి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కోర్టుకు వచ్చే కక్షదారుల సౌకర్యార్థం వేములవాడ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ, కోర్టుకు విచారణల కోసం వచ్చే కక్షదారులు, న్యాయవాదులు, ప్రజలు తీవ్ర ఎండలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వారికి తాగునీటి సౌకర్యం అందించడం ద్వారా కొంతవరకు ఉపశమనం కలిగించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. చలివేంద్రం ద్వారా శుద్ధమైన చల్లని తాగునీరు అందుబాటులో ఉండటంతో కోర్టుకు వచ్చే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, లైబ్రరీ సెక్రటరీ మొగిలి సుజాత, మహిళ ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసీ మెంబర్ మారు ముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసీ మెంబర్ ఉల్లెందుల అనిల్, సబ్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, ఏపీపీ అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్ గౌడ్, గుడిసె సదానందం, రేగుల దేవేందర్, కిషోర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, మాదాసు దేవయ్య, నక్క దివాకర్, రేగుల రాజ్ కుమార్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

# మహిళ భద్రతపై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు: జిల్లా షీ టీమ్.







**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచనల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్ (1930 ), ఈఆర్ఎస్ఎస్ 112 , మరియు టీ- షేపి షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈకార్యక్రమంలో భాగంగా షీ టీమ్ బృందం సోమ వారం రోజున వేములవాడ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి. సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. బన్నాజి ఉపాధ్యాయులు కృష్ణ బాలరాజు సత్యనారాయణ రవీందర్ రావు, ఇతరులు పాల్గొన్నారు.

# దేవునిపల్లిలోని కల్కి నగర్ కాలనీలో జూదం స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

### 9 మంది అరెస్ట్, నగదు, వాహనాలు, మొబైల్స్ స్వాధీనం.

### అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం -- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, వెల్లడి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జూదం అనేది కేవలం ఒక ఆట కాదు, అది జీవితాలను చిన్నాభిన్నం చేసే ఒక మహమ్మారి. క్షణికమైన ఆశతో, కష్టపడకుండా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో జూదం వైపు అడుగులు వేసే వారు తమ బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. ఒక్క రూపాయి గెలిస్తే వంద రూపాయిలు పోగొట్టుకునే ఈ వ్యసనం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. సమాజంలో గౌరవాన్ని కోల్పోవడమే కాకుండా, మానసిక ప్రశాంతతను, ఆర్థిక స్థిరత్వాన్ని జూదం దూరం చేస్తుంది. ముఖ్యంగా యువత ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, కష్టార్జితాన్ని నమ్ముకున్నప్పుడే గౌరవప్రదమైన మరియు సుఖమయమైన జీవితం సాధ్యమవుతుంది. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు దేవునిపల్లి పోలీసులు జూదరులపై ఉక్కుపాదం మోపారు. విశ్వసనీయ సమాచారం మేరకు కల్కి నగర్ ప్రాంతంలో సాగుతున్న జూదం స్థావరంపై స్పెషల్ టీమ్ మరియు దేవునిపల్లి పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో జూదం ఆడుతున్న 9 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో నిందితుల నుండి భారీగా నగదు మరియు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ. 26,770 నగదుతో పాటు, 9 మొబైల్ ఫోన్లు, 6 స్కూటీలు మరియు 2 కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులందరినీ దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఏ రూపంలోనైనా సరే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. జూదం, పేకాట, బెట్టింగ్ వంటి




అసాంఘిక పనులు ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీయడమే కాకుండా సామాజిక అశాంతికి కారణమవుతున్నాయని జిల్లా ఎస్పీ అన్నారు. ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో తప్పుదారులను ఎంచుకుని తమ విలువైన భవిష్యత్తును పాడుచేసుకోవద్దని, కష్టపడకుండా ఏదీ సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. అక్రమ కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచి ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి పనులు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.